# న్యుజెర్సీ తెలుగు కళాసమితి ఉగ




హేవిళంబి నామ సంవత్సర ఉగాది వేడుకలను అమెరికాలోని న్యూ జెర్సీ రాష్ట్రంలో తెలుగు కళా సమితి(TFAS) ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన యస్ పి బాలసుబ్రమణ్యం స్వర్ణోత్సవ సంగీత విభావరి ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసాయి. అధ్యక్షుడు గురు ఆలంపల్లి కార్యవర్గ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి స్వాగతోపన్యాసంతో వేడుకలను ప్రారంభించారు. వేద పండితులు హర్ష పంచాంగ శ్రవణం ఆకట్టూకంది. రేణు తాడేపల్లి ఆధ్వర్యంలో జరిగిన న్యూ జెర్సీ తెలుగు బాల బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉషా దరిసిపూడి రచించి నటించిన హాస్య నాటకం “WhatsApp” అందరినీ నవ్వులతో ముంచెత్తింది. ఈ నాటకంలో మధు అన్నా, ఉష, రిషిత తదితరులు పాత్ర వహించారు. అనంతరం బాలు, చిత్ర, శైలజ, చరణ, హరీష్ రాఘవేంద్ర, స్వాగత. లతాకృష్ణ,

Follow Us Here

అంతర్జాతీయ వార్తలు
తానా విశేషాలు
నాట్స్ ముచ్చట్లు
సిలికానాంధ్ర సంబరాలు
ఆటా-నాటా-బాటా-టాటా కబుర్లు
ప్రపంచవ్యాప్తంగా తెలుగు సంఘాల సందడి
అమెరికాలో ప్రముఖులు
అమెరికాలో కూచిపూడి
అమెరికాలో హిందూ దేవాలయాలు
అభినవ కర్ణులు

అభిషేక్ తదితరుల సంగీత విభావరి ఆకట్టుకుంది. కార్యదర్శి శ్రీదేవి జాగర్లమూడి, ఉపాధ్యక్షుడు మధు అన్నా గారు, కోశాధికారి రంగా మాదిసెట్టి, ఐటీ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ భర్తవరప, యువత విభాగ అధ్యక్షుడు అమ్ము విద్యాసాగర్, సభ్యత్వ కమిటీ అధ్యక్షుడు సత్య నేమాన గారు, సమాజ సేవల విభాగ అధ్యక్షురాలు ఇందిర వంగల వేడుకల విజయానికి దోహదపడ్డారు. కార్యవర్గ సభ్యులు బాలు బృందాన్ని జ్ఞాపికతో సత్కరించారు. గాన పోటీల్లో గెలుపొందిన శృతి నండూరి, స్నేహ అనుమోలు, శ్రీమాన్ కొమరగిరిలకు బాలు బహుమతులు అందించారు.



## More News

**సహోదరికే తొలి ఓటు**

**తిరుమలలో దానాలు చేసే మహానుభావులు ఇది చుడండి**

**వివక్ష వలదు**

**కొత్తకొత్త ఫోన్లు**

**తెలుగు దమ్ము ప్రపంచానికి తెలియాలి-కేసీఆర్**

**నేటి తాజావార్తలు**

**నేటి రాజకీయం**

**నేటి వాణిజ్య వార్తలు**

**సౌదీలో తొలిపర్యటన**

**బా-_-_-.గా-_-_-.ఒత్తిడి చేశారు. అందుకే పదవి చేపట్టా.**

**లండన్‌లో మనవాళ్లు**

**కెనడాలో తెలుగు సందడి**

### Exclusive Photo Gallery













Click Here For More Galleries

### With Best Compliments